జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

గురువారం | 23 | జనవరి | 2025 ◆ పేజీలు : 8


## ఆడపిల్లను ప్రోత్సహించాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

*కరీంనగర్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)*

ఆడపిల్లను ప్రోత్సహించాలని, బాలికను సమాజంలో ఎదగనివ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. బేటి బచావో-బేటి పడావో కార్యక్రమం ప్రారంభించి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.కరీంనగర్ బస్టాండ్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లలను రక్షించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా బేటి బచావో బేటి పడావో పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ

మిగతా 2 లో...





## అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ...

# ప్రభుత్వ పథకాలు

- రేషన్ కార్డు జారీ నిరంతర ప్రక్రియ
- ప్రతి ఒక్కరికి 6 కిలోల సన్న బియ్యం
- అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు
- పంట వేసినా, వేయకున్నా రైతు భరోసా
- భూమిలేని కూలీకి 12,000
- ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*కరీంనగర్ బ్యూరో,జనవరి 22, (ప్రజాజ్యోతి)*

అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు ప్రభుత్వ పథకాలు అందుతాయని ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి,రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో నిర్వహిస్తున్న గ్రామ సభల్లో భాగంగా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో బుధవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో విప్లవాత్మకమైన మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అడుగు ముందుకు వేసిందని అన్నారు. ఎంతమందికి అర్హత ఉంటే అంతమందికీ రేషన్ కార్డులు అందిస్తామని తెలిపారు. పెళ్లయిన వారికి విడిగా కొత్త రేషన్ కార్డులు, కుటుంబ సభ్యుల మార్పు చేర్పులు అన్ని పూర్తి చేస్తామని అన్నారు.గతంలో మీసేవ, ప్రజావాణి, సర్వేలలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిశీలిస్తామని, అర్హత ఉన్న వారందరికీ కార్డు ఇస్తామని అన్నారు. గ్రామ సభల్లో ప్రకటించిన జాబితాలో పేర్లు లేకున్నా అదే సభలో దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.2014లో 90 లక్షల

మిగతా 2 లో...



## నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం...

### మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*కరీంనగర్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)*

ప్రభుత్వ పథకాల అమలుకు గ్రామసభల నిర్వహణలో భాగంగా గంగాధర మండలం నారాయణపూర్ లో ఏర్పాటు చేసిన గ్రామ సభకు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి హాజరయ్యారు.నారాయణపూర్ రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం గ్రామసభలో మాట్లాడుతూ గత ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తక్కువ ఆయకట్టుకు నీరిచ్చిందని అన్నారు. ఈ ప్రభుత్వం తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు నీరు ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నదని తెలిపారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న ప్రాజెక్టుల జాబితాలో నారాయణపూర్ రిజర్వాయర్ ను చేరుస్తామని తెలిపారు. ప్రాజెక్ట్ పూర్తి చేయడానికి అవసరమైన సుమారు 70 కోట్ల రూపాయలు విడుదల చేస్తామని ప్రకటించారు. ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తిస్థాయిలో ఆయకట్టుకు నీళ్లు అందిస్తుందని అన్నారు. రిజర్వాయర్

మిగతా 2 లో...

## రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్



*కరీంనగర్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)*

కరీంనగర్ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఇందుర్తి పాఠశాలలోని పేద విద్యార్థులకు సైకిళ్లను, పలువురు మహిళలకు కుట్టు మిషన్ లను బుధవారం రోజున కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ముఖ్యంగా పేద విద్యార్థులు చదువుకు దూరం కాకూడదని ఉద్దేశంతో, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థులను గుర్తించి

మిగతా 2 లో...

- రాష్ట్రంలో రైతాంగానికి పెద్ద పీట
- *అర్హులైన చివరి లబ్దిదారుడు వరకు సంక్షేమ పథకాలే అందజేత
- పథకాల అమలు పట్ల ప్రజలు ఆందోళన పడాల్సిన అవసరం లేదు
- పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు
- దరఖాసులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు,అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు
- గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే
- రాజకీయాలకతీతంగా అర్హులకు సంక్షేమ పథకాలు అందజేత
- ప్రతిపక్ష నాయకుల అబద్ధపు మాటలు నమ్మవద్దు
- 10 సంవత్సరాల లో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసింది శూన్యం
- రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

## బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

*జగిత్యాల బ్యూరో ,జనవరి 22, ప్రజాజ్యోతి:*

బడుగు, బలహీన వర్గాల ,రైతాంగ సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్రంలోనే చివరి లబ్ధిదారుడి వరకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర నీటిపారుదల ,పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాష్ట్ర నీటి పారుదల , పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, ఎంఎల్ సి జీవన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బి, సత్య ప్రసాద్ లతో కలిసి ధర్మపురి మండలలోని జైన గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి

మిగతా 2 లో...



# అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకూ ప్రభుత్వ పథకాలు

(మొదటి పేజీ తరువాయి...)

రేషన్ కార్డులు ఉంటే గత పది సంవత్సరాలలో కేవలం 40,000 మందికి మాత్రమే రేషన్ కార్డు ఇచ్చారని తెలిపారు.ప్రస్తుతం ఈ ప్రభుత్వం 40 లక్షల కొత్త రేషన్ కార్డులు ఇస్తుందని అన్నారు. అందరికీ రేషన్ కార్డు అందిన తర్వాత ప్రతి వ్యక్తికి ఆరు కిలోల సన్న బియ్యం పంపిణీ చేస్తామన్నారు.అర్హత ఉన్న వాళ్లందరికీ ఇల్లు కట్టించే ప్రక్రియ చేపట్టామని, ఇండ్ల మంజూరు జాబితాలో పేరు లేకుంటే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు.స్వంతస్థలం ఉన్నవారు ఇల్లు కట్టుకునేందుకు ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నామని, ఎస్సీ ఎస్టీలకు మరో లక్ష ఆదనంగా ఇస్తామని తెలిపారు.సాగు చేసేందు కు యోగ్యంగా



ఉన్న ప్రతి ఎకరానికి సంవత్సరానికి 12000 రైతు భరోసా ఇవ్వబోతున్నామని తెలిపారు. పంట వేసినా వేయకున్నా వ్యవసాయానికి ముఖ్యంగా ఉంటే రైతు భరోసా అందుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో భాగంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబానికి ఏడాదికి 12,000 అందజేస్తున్నామని అన్నారు. ఈ స్థాయిలో ఇన్ని ప్రభుత్వ పథకాలు ఒకేసారి అమలు చేయడం చరిత్రలో ఎక్కడా లేదని తెలిపారు. మాన కొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లా డుతూ కాంగ్రెస్ పేదల ప్రభుత్వమని అన్నారు. గతంలో ప్రజా పాలన సమయంలో దరఖాస్తు ఫారం సరిగ్గా నింపకపోవడం వల్ల ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో పేరు లేనివారు మళ్లీ దరఖాస్తు చేసుకో వాలని తెలిపారు. గ్రామ సభ పూర్త యిన తర్వాత కూడా ఎంపీడీవో కార్యాలయంలో దరఖాస్తు ఇవ్వవ చ్చని అన్నారు. అన్ని దరఖాస్తులు పరిశీలిస్తామని తెలిపారు.ఈ కార్య క్రమంలో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిష నల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రపుల్ దేశాయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, ఆర్డీవో మహేశ్వర్ పాల్గొన్నారు.

# నారాయణపూర్ రిజర్వాయర్ పనులు పూర్తి చేస్తాం

(మొదటి పేజీ తరువాయి...)

ముంపు విషయంలో నారాయణపూర్ ప్రజలకు న్యాయం చేస్తామని తెలిపారు.నారాయణపూర్ లో నాలుగు ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకం వర్తించేలా చూస్తామని తెలిపారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగును నింపేందుకు తమ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని వివరించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ 10 సంవత్సరాలుగా రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న వారందరికీ కార్డు అందుతుందని తెలిపారు. దేశంలో మరెక్కడా లేనివిధం గా తెలంగాణలో ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేశామని, ఈనెల 26న మరో నా లుగు పథకాలకు శ్రీకారం చుట్టామని వివరించారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు.

**జనవరిలోనే ఎల్లంపల్లి జలాలు విడుదల**

గతంలో ఎప్పుడూ లేనివిధంగా జనవరి మాసంలోనే నారాయణపూర్ జలాశయానికి ఎల్లంపల్లి నీరును విడుదల చేశామని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు.మెట్ట ప్రాంతంగా ఉన్న చొప్పదండి నియోజకవర్గంలో జల యజ్ఞంలో భాగంగా అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నారాయణపూర్ జలాశయానికి శ్రీకారం చుట్టిందని గుర్తు చేశారు. 90 శాతం పనులు కూడా పూర్తి చేసిందని అన్నారు. మిగిలిన 10 శాతం పనులను గత సర్కారు పట్టించుకోలేదని అన్నారు. నారాయణపూర్ జలాశయం పనులన్నీ పూర్తి చేస్తామని, మిగిలిన ఆయకట్టుకు కూడా నిరందిస్తామని వివరించారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజలు గతంలో సమర్పించిన దరఖాస్తులన్నీ పరిగణలోకి తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. అర్హులుగా ఉన్న వారి పేరు గ్రామసభలో లేకపోతే అక్కడే దరఖాస్తు సమర్పించాలని తెలిపారు. చాలా ఏళ్లుగా పెండింగ్లో ఉన్న రేషన్ కార్డుల ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్లు లక్ష్మీ కిరణ్, ప్రపుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జడ్పీ సీఈవో శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ నీరజ పాల్గొన్నారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ మహిళలకు, రైతులకు, రైతు కూలీలకు, నిరుద్యోగులకు , పేదలకు ఈ స్థాయిలో ఏ ప్రభుత్వం స్వతంత్ర భారతదేశంలో మేలు చేయలేదని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడే నాటికి సుమారు 90 లక్షల తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని, గత 10 సంవత్సరాల కాలంలో ఎప్పుడు ఈ స్థాయిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని, కేవలం 40 వేల కార్డులు మాత్రం అందించారని అన్నారు. జనవరి 26 నాడు ప్రారంభించి రాష్ట్రంలో అర్హత ఉన్న చివరి వ్యక్తి వరకు రేషన్ కార్డు వచ్చే వరకు ప్రక్రియ కొనసాగుతుందని, రాజకీయాలకు అతీతంగా రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తు చేసిన, మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసినా, గ్రామ సభలలో దరఖాస్తు ఇచ్చిన విచారించి అర్హత మేరకు కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. గ్రామ సభలో ప్రకటించే ప్రాథమిక జాబితాలో పేరు లేని పక్షంలో దరఖాస్తు సమర్పిస్తే అర్హతను పరిశీలించి రేషన్ కార్డు మంజూరు చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ప్రజలు మండల కేంద్రాలు మున్సిపాలిటీలలో ఉన్న ప్రజాపాలన కేంద్రాలలో కూడా దరఖాస్తులు సమర్పించవచ్చని మంత్రి పేర్కొన్నారు. రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రస్తుతం దొడ్డు బియ్యం సరఫరా అవుతున్నాయని, వీటిని చాలా మంది తినడం లేదని, నూతన రేషన్ కార్డుల జారీ తరువాత ప్రతి ఒక్కరికి 6 కీలోల నాణ్యమైన సన్న బియ్యం రేషన్ కార్డుల ద్వారా సరఫరా చేస్తామని అన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఉన్న సమయంలో సాచురేషన్ పద్ధతిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మించామని, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మరోసారి ఇందిరమ్మ ఇండ్లు పథకం ప్రారంభిస్తున్నామని, 100 శాతం ఇండ్లు మంజూరు అవుతాయని అన్నారు. ప్రస్తుతం సొంత జాగా ఉండి ఇండ్లు లేని వారికి 5 లక్షల రూపాయలు అందిస్తున్నామని, ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు ఇంటి నిర్మాణానికి 6 లక్షల సహాయం అందజేయ బోతున్నామని అన్నారు. రైతు భరోసా కింద రైతులకు అందే సహాయం 20 శాతం పెంచి ఎకరానికి 12 వేల రూపాయలు అందజేస్తామని, వ్యవసాయ యోగ్యమైన భూమికి పంట వేసిన వేయకుండా రైతు భరోసా అందుతుందని అన్నారు. భూమిలేని కూలీలకు స్వతంత్ర భారతదేశంలో ఎక్కడ లేని విధంగా రైతు కూలీల కుటుంబాలకు 12 వేల రూపాయలు ఇస్తున్నామని తెలిపారు. ఈ నాలుగు పథకాలను గ్రామసభలు నిర్వహించే ప్రజల సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేసి జనవరి 26 నుంచి అమలు చేస్తామని, అర్హులైన చివరి వ్యక్తి వరకు లబ్ధి జరుగుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని, గ్రామ సభలలో ప్రతిపక్ష పార్టీ నాయకులు అవసరమైన సలహాలు సూచనలు అందించాలని కోరారు. జనవరి 26 నుంచి ప్రారంభించి అర్హత ప్రకారం రేషన్ కార్డులను అందరికీ జారీ చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే వడ్లూరు లక్ష్మణ్ కుమార్ ధర్మపురి మండలం జైన ప్రజా పాలన గ్రామ సభలో మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి పొన్నం ప్రభాకర్ పాల్గొనడం అభినందనీయమని గోదావరి తీరప్రాంత రైతాంగానికి కష్టకాలంలో నీటిని విడుదల చేయించిన జల ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి ఇప్పటికే అర టిఎంసి నీటిని గోదావరిలోకి వదిలారు అన్నారు మరో అర టీఎంసీ నీటిని విడుదల చేస్తామన్నారు తలాపున గోదావరి ఉన్న తీర ప్రాంత రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారుఅని రైతాంగానికి శాశ్వత సాగు నీటి పరిష్కారాన్ని చూపించాలని కోరుతున్నాం అన్నారు లక్ష్మణ్ కుమార్ అనే వ్యక్తి దశాబ్దాల కాలంగా ఓడిన గెలిచిన మీ మధ్యనే ఉంటున్నాడు అన్నారు. బుగ్గారం మండలంలోని యశ్వంత్ రావు పేట చెరువుతో పాటు జంగల్ నాల ప్రాజెక్టులను పునరుద్ధరిస్తే నియోజకవర్గంలోని అత్యధిక శాతం సాగుకు లబ్ధి చేకూరుతుంది పేర్కొన్నారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ.... అర్హత ఉన్న ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు రైతు భరోసా ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా సంవత్సరానికి 12000 రూపాయలు జనవరి 26 వ తారీకు నుండి ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభిస్తుందని తెలిపారు. ధర్మపురిలో గోదావరి నది ఒడ్డుకు వున్న రైతులకు సాగు నీరు అందడం లేదని. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట పైన చెక్ డ్యాములు నిర్మాణం చేపడితే జైన గ్రామంతో పాటు బీర్పూర్ మండలాల రైతులకు మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ,జిల్లా అదనపు కలెక్టర్ గౌతమ్ రెడ్డి ఎస్పీ, అశోక్ కుమార్, ఏఎస్పీ భీమ్ కుమార్ , ఆర్డీవో మధు సుధను,డీఆర్డీఓ రఘు వరుణ్, డిపిఓ , మధన్ మోహన్, ఎమ్మార్వో, కృష్ణ చైతన్య , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాపాలన వార్డు సభలలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



**కోరుట్ల జనవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి**

ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని 13,29 వార్డులలో బుధవారం నిర్వహించిన వార్డు సభలకు ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) బిఎస్ లత హజరయ్యారు. వార్డు సభలలో ఇందిరమ్మ ఇళ్ల జాబితా, ప్రజాపాలన కొత్త రేషన్ కార్డుల జాబితాలను వార్డు ప్రజలకు చదివి వినిపించారు. అడిషనల్ కలెక్టర్ మా ట్లాడుతూ ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోని వారు ఆందోళన చెందవద్దని, ఇంకా ఎవరైన అర్హులు ఉన్నట్లయితే వార్డు సభలలో ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు వార్డు సభలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డీవో జివాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి, స్థానిక వార్డు కౌన్సిలర్లు, క్లస్టర్ ఆఫీస ర్లు, డిప్యూటీ ఈఈ, టిపివో, మున్సిపల్ మేనేజర్, వార్డు ఆఫీసర్లు పాల్గొన్నారు.

# ఆడపిల్లను ప్రోత్సహించాలి

(మొదటి పేజీ తరువాయి...)

బాలికల అణచివేతకు వ్యతిరేకంగా బేటీ బచావో బేటి పడావో విజయాలను సాధించిందన్నారు. బాలికల రక్షణకు ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజం కలిసికట్టుగా పనిచేస్తున్నాయని తెలిపారు. బాలిక విద్యను ప్రోత్సహించాలని, సమాజంలో ఎదిగేలా చూడాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి కె.సబిత, డిసిపిఓ పర్వీన్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ధనలక్ష్మి, కోఆర్డినేటర్లు శ్రీలత, సంపత్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్ ఎం భూపతిరెడ్డి, డిపో మేనేజర్లు విజయ మాధురి, మల్లయ్య పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ సైకిళ్లు, కుట్టు మిషన్ల పంపిణీ చేసిన కేంద్రమంత్రి బండి సంజయ్...



(మొదటి పేజీ తరువాయి...)

కరీంనగర్ క్లబ్ ఆధ్వర్యంలో ఐదుగురు విద్యార్థినీలకు సైకిళ్లను, అలాగే పది మంది నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగిందని రోటరీ క్లబ్ అధ్యక్షులు గోరిట్యాల వెంకట కిషన్ ఈ సందర్భంగా తెలిపారు. ఇలాగే మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పాక పవన కృష్ణ, మాజీ గవర్నర్ డీకే ఆనంద్ , రాజిరెడ్డి ,చిట్టి రామారావు మాజీ కార్పొరేటర్, జి ఆనంద్ కుమార్, పి .తిరుపతి ,ఆలిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఇందుర్తి పాఠశాల విద్యార్థుల కోసం అడిగిన వెంటనే సైకిళ్లను అందించిన రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులకు పాఠశాల ఉపాధ్యాయులు బి. ఓదెల్ కుమార్ ధన్యవాదాలు తెలియజేశారు.

# రాష్ట్ర మంత్రులకు ఘన స్వాగతం పలికిన వెలిచాల రాజేందర్ రావు

*కరీంనగర్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)*



కరీంనగర్ పర్యటనకు విచ్చేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర నీటిపారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు కరీంనగర్ లోని హెలిప్యాడ్ వద్ద బుధవారం కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు ఘన స్వాగతం పలికారు. మంత్రులను శాలువాలతో సత్కరించారు. అనంతరం తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో జరిగిన గ్రామసభకు మంత్రులతోపాటు రాజేందర్ రావు హాజరయ్యారు. వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లా డుతూ దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 26వ తేదీ నుంచి నాలుగు పథకాలను ఏకకాలంలో అమలుకు శ్రీకారం చుట్టబోతున్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ఎత్తున ఒకేసారి నాలుగు పథకాలను ప్రారంభించుకోవడం ఏ రాష్ట్రంలో నూ జరగలేదని తెలిపారు. నాడు ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నదని చెప్పా రు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇల్లు, వ్యవసా య కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందని పేర్కొన్నా రు. దీంతోపాటు రైతులకు ఏటా 12 వేల రూపాయలను రైతు భరోసా కిం ద అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రజలందరూ సద్వినియో గం చేసుకోవాలని వెలిచాల రాజేందర్ రావ్ సూచించారు. అర్హులైన పేదలందరికీ పథకాలు అందుతాయని పేర్కొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

**నగరంలోని 54 మరియు 60 డివిజన్ల వార్డు సభల్లో పాల్గొన్న సుడా చైర్మన్**

**బిఆర్ఎస్ ప్రభుత్వంలో పదేళ్లు ఒక్క ఇల్లు ఇవ్వలే,ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలే**

**రేవంత్ రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది**

**సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి**

*కరీంనగర్ బ్యూరో,జనవరి 22, (ప్రజాజ్యోతి)*



నగరంలోని 54, 60 డివిజన్లలో ప్రజా పాలన డివిజన్ సభల్లో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొన్నారు. సభల్లో స్వయంగా సుడా చైర్మన్ లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకొని వారి యొక్క అనుమానాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇవ్వటమే లక్ష్యంగా ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని అధికారులు ప్రకటించిన లిస్టులో పేరు లేకపోతే రానట్టు కాదని మళ్లీ ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న గాని వార్డు అధికారికి గాని మున్సిపల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాగాని మళ్లీ పరిశీలించి అర్హులందరికీ ఇవ్వడం జరుగుతుందని నరేందర్ రెడ్డి అన్నారు. పదేళ్లలో ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఒక్క రేషన్ కార్డు ఇవ్వకుండా ఏముఖం పెట్టుకొని పని చేసే ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ నాయకులు విమర్శిస్తున్నారని నరేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరినీ ఈ ప్రభుత్వం ఆదుకుంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాలలో టిపిఎస్ తేజస్విని,వార్డు అధికారులు మోసిన్,శ్రీనివాస్,ఎండి తాజ్, కార్పొరేటర్లు ఇఫ్రాన్ తహర్,వాల రమణారావు,కలిమొద్దిన్,పెద్ది తిరుపతి,అహ్మద్అలీ,రాజ్ కుమార్, ఆరిఫ్,కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడాది కింద స్వీకరించిన ప్రజాపాలన దరఖాస్తులు ఏమయ్యాయి...మూలకు పడేసినట్టేనా...

**కుల గణ సర్వే తో సేకరించిన డేటా ఏమైంది...?**

**కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికే పథకాలన్నప్పుడు ఈ నాటకాలు దేనికి**

**ప్రజాపాలన గ్రామసభ దరఖాస్తుల స్వీకరణ కేవలం లోకల్ ఎలక్షన్స్ స్టంట్ మాత్రమే**

**కాంగ్రెస్ ఏడాది గా దరఖాస్తులను స్వీకరిస్తూ టైంపాస్ పాలన చేస్తు, జనాలను గోసపెడుతుంది**

**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**

*కరీంనగర్ బ్యూరో, జనవరి 22,(ప్రజాజ్యోతి)*




కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా పాలన పేరిట స్వీకరించిన దరఖాస్తులు ఏమయ్యాయని..? ఇటీవల కుల గణన సర్వే పేరిట స్వీకరించిన డేటా ఏమైందని..? ఏడాదికాలంగా ఎన్ని ప్రజాపాలన అప్లికేషన్లు పరిష్కరించారో చెప్పకుండా మళ్లీ ప్రజా పాలన దరఖాస్తుల పేరిట గ్రామ సభలు నిర్వహించి ఏం చేస్తారని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర ప్రశ్నించారు. బుధవారం కరీంనగర్ లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది కాలంగా వివిధ పథకాలకు దరఖాస్తులు స్వీకరించడం, అర్హులను , లబ్ధిదారులను సంబంధిత కార్యాలయాల చుట్టూ తిప్పిస్తూ జనాలతో ఆటలాడుకుంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన కొత్తలో ప్రజాపాలన పేరిట దరఖాస్తులను స్వీకరించి వాటిలో ఏ ఒక్కరి అప్లికేషన్ అయిన పరిష్కరించకుండా అటకెక్కించిందన్నారు. మళ్లీ కుల గణన సర్వే పేరిట కుటుంబ పూర్తి డేటాను సేకరించి , ఇందులో కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసిన వారికి రేషన్ కార్డులను ఇచ్చిందని ఆయన ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ సర్కార్ రైతు రుణమాఫీ కొందరికే చేసి , రుణమాఫీ కాని రైతులు మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో తిరిగేలా చేసిందని, సంబంధిత వివరాలతో అప్లికేషన్ లు తీసుకొని నేటికీ అనేకమంది రైతులకు రుణమాఫీ చేయకుండాగోసపెడుతుందన్నారు. దరఖాస్తులు , ప్రజల డేటాను స్వీకరించి కాంగ్రెస్ ఏడాది కాలంలో సాధించిందేమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలే బాహాటంగా ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు, శ్రేయోభిలాషులకే పథకాలు ఇస్తామని బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నప్పుడు దరఖాస్తుల స్వీకరణ ఎందుకని ఆయన ప్రశ్నించారు. అసలైన అర్హులకు, లబ్ధిదారులకు న్యాయం చేయకుండా వాళ్లను కార్యాలయాల చుట్టూ తిప్పుకోవడం సమంజసం కాదన్నారు. ప్రస్తుతం ప్రజా పాలన పేరిట ఏర్పాటుచేసిన గ్రామ సభల్లో గతంలో ఎంతమంది వివిధ పథకాల కోసం ప్రజాపాలన దరఖాస్తులు పెట్టుకున్నారో వారి పేర్లను కూడా గ్రామ వార్డు సభల్లో అధికారులు చదవాలన్నారు. మళ్లీ ప్రజాపాలన కొత్త దరఖాస్తులు ఎందుకో కూడా చెప్పాలన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం, అధికారులు వీటికి సమాధానం చెప్పకుండా కేవలం దరఖాస్తులు స్వీకరించే ప్రయత్నం చేస్తుందని, ఇది కేవలం రాబోయే లోకల్ ఎలక్షన్ ను దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ సర్కార్ చేస్తున్న నయా డ్రామా మాత్రమేనన్నారు. కాంగ్రెస్ ప్రభు త్వం ఏడాది కాలంగా ప్రజల సమస్యలను పరిష్కరించకుండా దరఖాస్తుల స్వీకరంతో టైంపాస్ పాలన కొనసాగిస్తుందని ఆయన ఈ సందర్భంగా తీవ్రంగా విమర్శించారు.

## భజన కళాకారులకు సన్మానం



*చొప్పదండి ,జనవరి 22 ( ప్రజా జ్యోతి ):*

కరీంనగర్ లోని తిరుపతి తిరుమల దేవస్థానం కళ్యాణమండపం లో బుధవారం చొప్పదండి భజన కళాకారులను ఘనంగా సన్మానించారు. గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ మహాభారత ప్రవచన జ్ఞాన యజ్ఞంలో వీరు పాల్గొని భజనలు చేశారు. కళాకారులు ఆలపించిన హరి నామ సంకీర్తనలకు, ఉత్తమ గాయకుడు చీకట్ల లచ్చయ్య ఆలపించిన శ్రీరామ కీర్తనలకు భక్తులు పరవశించారు. ఈ సందర్భంగా జ్ఞాన యజ్ఞ నిర్వాహకులు నలుమాచు రాధా మనోహర్, కళావేదిక నిర్వాహకులు నలుమాచు చంద్రశేఖర్ భజన కళాకారులందరినీ మెమెంటోలు ఇచ్చి శాలువాలతో సత్కరించారు. సన్మానం పొందిన వారిలో చొప్పదండి హనుమాన్ భజన మండలి సభ్యుడు చీకట్ల లచ్చయ్య, జ్ఞాన సరస్వతి సేవాదళ్ సభ్యులు దండే రమాదేవి రవీందర్, సిపెల్లి రాజమల్లయ్య, గుండేటి రమేష్, గుర్రం జయప్రద, తిరుమల, పెంచికల రమ, చెట్టుపెల్లి సరళ, జయలక్ష్మి ఉన్నారు.

## వాసవి శాతవాహన క్లబ్ వారిచే పేద మహిళలకు ఇంటి సామాగ్రి అందజేత

*కరీంనగర్ బ్యూరో, జనవరి 22, (ప్రజాజ్యోతి)*




ఆర్థికంగా వెనుకబడిన పేద కుటుంబా మహిళకు బుధవారం వాసవి శాతవాహన క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు ఎలగందుల మునీందర్ ఆధ్వర్యంలో స్రవంతి అనే పేద మహిళలకు అవసరమైన వంటగది సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా ఎలగందుల మునీందర్ మాట్లాడుతూ పేదలకు సహాయం చేయడంలో ఉన్న తృప్తి మనం ఏం చేసినా రాదని పేద కుటుంబాలకు ఇకముందు కూడా మా వాసవి శాతవాహన క్లబ్ నుండి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.ఈ నెల 27 సోమవారం రోజున కరీంనగర్ వైశ్య భవన్ లో వాసవి శాతవాహన క్లబ్ ఆధ్వర్యంలో పేద మహిళలకు చీర లు కూడా అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో జోన ల్ ఛైర్మెన్ పోకల లక్ష్మీనారాయణ, క్లబ్ సెక్రటరీ ఓల్లాల సత్య నారాయణ, ట్రెజరర్ రాచమల్ల భద్రయ్య, పాల్గొన్నారు.

## కొనసాగుతున్న వార్డు సభలు

*గోదావరిఖని , జనవరి 22(ప్రజాజ్యోతి)*

రామగుండంలో వార్డు సభలో కొనసాగుతున్నాయి.బుధవారం రామగుండం నగర పాలక సంస్థ పరిధిలోని 38 వ డివిజన్ సంజయ్ గాంధీ నగర్ లో నిర్వహించిన వార్డు సభకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష హాజరై మాట్లాడారు.ఇందిరమ్మ ఇండ్లు,కొత్త ఆహార భద్రతా కార్డుల జాబితాలో అర్హుల పేర్లు రాకపోయినా,అనర్హులకు వచ్చినా వార్డు సభలో దృష్టికి తీసుకురావాలని గతంలో స్వీకరించిన ప్రజా పాలన ధరఖాస్తులు,మీ సేవ లో సమర్పించిన ధరఖాస్తులు,సమగ్ర ఇంటింటి సర్వే డేటా ఆధారంగా లబ్దిదారుల జాబితా తయారు చేయడం జరిగిందని అన్నారు.వార్డు సభలో జాబితాలోని పేర్లను చదవడంతో పాటు ప్రదర్శనకు ఉంచామన్నారు.అర్హత ఉండి జాబితాలో పేర్లు లేనట్లయితే కొత్తగా ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు.కొత్త ధరఖాస్తులను కార్పొరేషన్ కార్యాలయంలోనూ స్వీకరించనున్నట్లు తెలిపారు.పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు),రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ వార్డు సభలో చదువుతున్న జాబితాలో పేర్లు ఉన్న వారు మళ్ళీ ధరఖాస్తు చేసుకోవల్సిన అవసరం లేదన్నారు.కొత్త ధరఖాస్తు సమర్పించడానికి ముందు ప్రదర్శనకు ఉంచిన జాబితాలో పేరు లేదని నిర్ధారించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జంగపల్లి సరోజన,నగర పాలక సంస్థ ఇ ఇ రామన్ అసిస్టెంట్ కమిషనర్ రాయలింగు పాల్గొన్నారు.కాగా వార్డుసభలు బుధవారం 3,4,8,9, 13,18,19, 23,24,28,29,33,34,38,39,43,44,48,49 వ డివిజన్ లలో నిర్వహించగా గురువారం 5,10,14,15,20,25,30, 35,40,45, 50 డివిజన్ లలో జరగనున్నాయి.



# అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

### సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### గ్రామసభల ద్వారానే లబ్ధిదారుల ఎంపిక : తహసిల్దార్ కోలా చంద్రమోహన్



*కొడకండ్ల / జనగామ, జనవరి 22, ( ప్రజాజ్యోతి ):*

అర్హులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలని, ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడం నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రామన్న గూడెం గ్రామంలో గ్రామసభ స్పెషల్ ఆఫీసర్ మహేందర్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ సమావేశానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కోమలత, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. పాకాలలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభలో ప్రజా పాలన గ్రామ సభ క్లస్టర్ ఆఫీసర్ తహసిల్దార్ కోల చంద్రమోహన్ మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా అందించడం జరుగుతుందని, నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారు, ప్రజా పాలన లో దరఖాస్తు చేసుకున్నవారు, మీసేవ కేంద్రాలలో మెంబర్ ఆడిషన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను పరిశీలించడం జరుగుతుందని తెలిపారు. ఇంకా లిస్టులో పేరు లేని వారు సైతం నేరుగా గ్రామసభలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. గ్రామసభ ఆమోదం ద్వారానే ఇందిరమ్మ ఇం డ్లను ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అభ్యంతరాలు ఉన్న దరఖాస్తు ద్వారా అందజేయాలని తహసిల్దార్ తెలిపారు. సమావేశంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఏఈఓ నవ్య, గ్రామ కార్యదర్శి కె.బ యన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యు లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్, మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు..

★ గ్రామసభల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి..

★ జాబితాల్లో అనర్హుల పేర్లను ప్రకటించారంటూ సభల్లో గందరగోళం...

★ పథకాలకు లబ్ధిదారుల ఎంపికపై విమర్శలు...

★ పలుచోట్ల అధికారులను నిలదీసిన అర్హులు..

*చిగురుమామిడి ,జనవరి 22(ప్రజా జ్యోతి)*




అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని,అన్ని వర్గాల అభివృద్ధె లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పనిచేస్తుందని, గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి పిలుపునిచ్చారు.బుధవారం మండలంలోని నవాబుపేట,ముదిమాణిక్యం, లంబాడిపల్లె, సీతారాంపూర్,గాగిరెడ్డిపల్లె తదితర గ్రామాల్లో అధికారులు గ్రామసభలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల తీరును వివరించారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు రెండు లక్షల రుణాలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహ జ్యోతి, తదితర ప్రజా సంక్షేమ పథకాలను అమలుపరుస్తూ వస్తుందన్నారు. పలు గ్రామాల్లో గ్రామసభలు గందరగోళంగా మారాయి.రాష్ట్ర ప్రభుత్వం నాలుగు సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం చేపట్టిన గ్రామ సభలు గందరగోళంగా కొనసాగాయి.అధికారులు ప్రకటించిన జాబితాలో అర్హుల పేర్లు రాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. పథకాల్లో అర్హుల పేర్లను ఎంపిక చేయకపోవడంపై విమర్శలు వెలువేత్తాయి.ప్రజా పాలన సభల్లో దరఖాస్తు చేసుకున్న ఏ ఒక్కరి పేరు కూడా జాబితాలో లేదని బిఆర్ఎస్ నాయకులు, అర్హులైన లబ్ధిదారులు అధికారులను నిలదీశారు.కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభల తీరుపై హనుమల సత్యనారాయణ,పిల్లి వేణు విమర్శలు కురిపించారు.ప్రజాపాలన అని చెప్పుకుంటూ పోలీస్ ప్రహారాలో గ్రామసభలు నిర్వహించడం ఏంటని సత్యనారాయణ ప్రశ్నించారు. గ్రామాల్లో నిర్వహించే గ్రామ సభలతో ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదని, ప్రభుత్వం అర్హులను గుర్తించి వారికి ప్రభుత్వ సంక్షే పథకాలను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ముద్దసాని రమేష్,మండల వ్యవసాయ అధికారి,గ్రామ స్పెషల్ ఆఫీసర్ రాజులు నాయుడు, ఐకెపి ఎపిఎం మట్టెల సంపత్,మండల ఆర్ ఐ విరాల అరుణ్,గ్రామపంచాయతీ కార్యదర్శి సంపత్,ఏఈఓ సాయికుమార్,నాయకులు చిట్టుమల్ల రవీందర్,ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, కూతురు రవీందర్ రెడ్డి,ఠాకూర్ నరేందర్ సింగ్, హనుమండ్ల సత్యనారాయణ,బుర్ర శ్రీనివాస్ గౌడ్,పిల్లి వేణు,ఎనగందుల రాజయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభలతో కాలయాపన వద్దు..కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి...

### ఎంపీఓకు వినతిపత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు

*ఇల్లందకుంట,జనవరి22, ( ప్రజాజ్యోతి ):*



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఇచ్చిన దొంగ హామీలన్నీ గ్రామసభల పేరుతో ప్రజలను నయవంచనకు గురి చేస్తూ కాలయాపన చేస్తున్నారని అన్ని పథకాలు వెంటనే అమలు చేయాలని ఇల్లందకుంట ఎంపిఓ రాజేశ్వరరావు కి వినతి పత్రం అందజేశారు.. బుధవారం ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొని అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయడం కోసం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ కోఆర్డినేటర్ జవాజి కుమారస్వామి – జెకె మాట్లాడుతూ ప్రజాపాలన ప్రభుత్వం అని చెప్పుకుంటూ ప్రజలను నయా వంచనకు గురిచేస్తుందని, ఎన్నికల సమయం లో ఇచ్చిన హామీలలో మహిళలకు నెలకు 2500,వృద్ధులకు 4000 రూపాయలు వికలాంగులకు...6000 రూపాయలు.. ఇస్తామని చెప్పి సంవత్సరం గడిచినా కూడా ఇవ్వకపోవడం సిగ్గుచేటు అని విమర్శించారు.. రైతు భరోసా కింద 15000 అని చెప్పి.. అధికారంలోకి వచ్చాక 3000 కోత పెట్టి 12,000 ఇస్తామని చెప్పి కాలయాపన చేయడం రైతులను మోసం చేయడం అని,రైతు రుణమాఫీ పూర్తి అయిందని చెప్పి ఊదరగొడుతూ... లక్షలాదిమంది రైతులకు వడ్డీతో కలిపి 2 లక్షల పైన ఉన్న రుణాలు ఇప్పటికీ మాఫీ కాక రైతన్నలు హరిగోశ పడుతున్న రుణమాఫీ చేసిన పాపన కాంగ్రెస్ ప్రభుత్వం పోలేదని గుర్తు చేశారు..తక్షణమే ఎన్నికల హామీల లో ఇచ్చినటువంటి ప్రతి ఒక్క పథకాలను అమలు చేయాలని లేదంటే రైతులు ప్రజలు అందరు కలిసి రోడ్ల పైన ఎక్కడికక్కడ ధర్నా రాస్తారోకాలు చేస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తు చూపుతామని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జవ్వాజి.కుమారస్వామి జెకె తో పాటు, మాజీ ఎంపిటిసి చిన్నరాయుడు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముస్తఫా,జవాజి చిరంజీవి,ప్రమోద్, పికేఆర్ సేవా సమితి అధ్యక్షులు మురళి తదితరులు పాల్గొన్నారు.

## మల్టీ లెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో అప్రమత్తంగా ఉండాలి

### రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్

*గోదావరిఖని , జనవరి 22 (ప్రజాజ్యోతి)*



మోసపూరిత వాగ్దానాలు,ప్రకటనలతో మో సాలకు పాల్పడుతున్న మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశా రు.ప్రజల సొమ్ము దోచుకునేందుకు సైబర్ నేరగాళ్లు రోజురోజుకు కొత్త పోకడలతో ప్రజల బలహీనతలను పెట్టుబడిగా చేసుకునేందుకు కొత్త పద్ధతులను ప్రయోగిస్తున్నారన్నారు.ఇందులో భాగంగానే మల్టీలెవల్ మార్కెటింగ్ స్కీమ్ లతో పాటు క్రిప్టో కరెన్సీ,ఆగ్రో గార్మెంట్స్,హెర్బల్ అండ్ హెల్త్,గృహ పరికరాలు వంటి వాటిపై పెట్టుబడులు పెట్టి అధిక మొత్తంలో లాభాలు లాభాలు వస్తాయని నమ్మించి డబ్బులను దోచుకుంటున్నారని తెలిపారు. వాట్సాప్,టెలిగ్రామ్,ఫేస్బుక్,ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియాలో వచ్చే అనుమానిత లింకులను,ఏపీకే ఫైల్స్,అప్లికేషన్స్ ను ఓపెన్,ఇన్స్టాల్ చేయవద్దని సూచించారు . సైబర్ నేరగాళ్ళ చేతిలో మోసపోయినట్లుగా భావిస్తే తక్షణమే1930 టోల్ ఫ్రీ నెంబర్ కు సమాచారం ఇవ్వాలనీ,సమీప పోలీస్టేషన్ లలో కానీ పిర్యాదు చేయాలన్నారు.

## ఆకట్టుకున్న బొమ్మల కొలువు



*గోదావరిఖని , జనవరి 22(ప్రజాజ్యోతి)*

గోదావరిఖని ఇల్లందు క్లబ్ లో ఆర్జీ1 లేడిస్ క్లబ్ ఆద్వర్యంలో బుధవారం నిర్వహించిన బొమ్మల కొలువు ఆకట్టుకుంది.సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ సతీమణి శారద బలరాం డైరెక్టర్ (ఇ.అండ్.యం)ఆపరేషన్స్ డి .సత్యానారాయణ రావు,ఆయన సతీమణి హరిణి,డైరెక్టర్ (పిపి) సతీమణి సునీత వెంకటేశ్వర్ రెడ్డి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు డైరెక్టర్ క్యాంపు ఆఫీస్ నుండి ఎడ్ల బండి పై వచ్చారు.శారద బలరాం మాట్లాడుతూ బొమ్మల కొలువులో మన సంస్కృతి సంప్రదాయం ఉట్టి పడేలా ఉన్నాయని ఇందులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కుటిరం,మంచే,సంక్రాతి సంబురాలలో ఏర్పాటు చేసే పర్ణశాల,చుట్టు పల్లెటూరి వాతావరణం,సమ్మక్క సారక్క సంస్కృతి అనే వివిధ రకాల బొమ్మలతో పలు అంశాలపై అవగాహన కలిగేలా బొమ్మలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.తెలంగాణ సాంస్కృతీ సాంప్రదాయాల పురాతన పని ముట్లు, ప్రత్యేక ఆకర్షణ అర్ధనారీశ్వరుడు వివిధ అలంక్రుత బొమ్మల కొలువు వల్ల శుభం కలగాలని ఆకాంక్షించారు. అంతకుముందు గణపతి పూజ చేసి, పాలు పొంగించి వేడుకలు నిర్వహించారు.బొమ్మల కొలువులో గణపతి విగ్రహానికి మంగళ హారతులు ఇచ్చారు.ప్రతి ఏటా నిర్వహించే బొమ్మల కొలువు ఎంతో రమ్యంగా ఉంటుందని , ఇక్కడి వాతావరణం చూడ చక్కని దృశ్యాలతో ఆకట్టు కునేలా ఉన్నాయన్నారు.అనంతరం లేడీస్ క్లబ్ సభ్యులు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.అర్జీ1 లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్జీ.1,2 జియం లలిత్ కుమార్,వెంకటయ్య,కార్పొరేట్ సేఫ్టీ జియం సతీమణి చింతల లక్ష్మి శ్రీనివాస్ అర్జీ 1,2,3జియంలు వారి సతీమణులు వనజ, అలివేణి,విజయం లక్ష్మి, లలిత,వాణి,లేడీస్ క్లబ్ సభ్యులు చిలక లక్ష్మి, కవిత, తార,విజయ,శ్రీవాణి,హేమా,కళ్యాణి లేడీస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

*కొడకండ్ల / పాలకుర్తి, జనవరి 22 (ప్రజాజ్యోతి):*

రోడ్డు భద్రతపై పాలకుర్తి సీఐ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలకుర్తి లోని ప్రగతి హై స్కూల్ లో బుధవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల బస్సు డ్రైవర్లకు విద్యార్థుల భద్రతపై సూచనలు చేశారు. విద్యార్థులు బస్సు ఎక్కేటప్పుడు, దిగేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వరరావు, పాలకుర్తి ఎస్ఐ యాకూబ్ హుస్సేన్, సిబ్బంది పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ




**కొడకండ్ల / జనగామ, జనవరి 22 (ప్రజాజ్యోతి) :** టీఎస్ యుటిఎఫ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్, డైరీ ఆవిష్కరణను బుధవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిఎస్ యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి వై. గ్రేస్ కజియారాణి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పత్తి వెంకటాద్రి, మండల అధ్యక్షుడు బండారి సైదులు, ప్రధాన కార్యదర్శి సోమయ్య, ప్రభాకర్, రమాదేవి, మంజుల, స్వప్న, సింధియా, శేఖర్, పాషా, గవాస్కర్, సత్యనారాయణ, వెంకన్న, మొయిజుద్దీన్, రాములు, సుజిత్, రాజేందర్, మనకా, చంద్రమౌళి, మల్లేశ్వర్, కిష్టయ్య, కనకరాజు, సతీష్, శ్రీకాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## కోరుకంటి స్మారకార్థం అన్నదానం



**కరీంనగర్ టౌన్,జనవరి 22, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ రూరల్ మండలం దుర్షేడు గ్రామానికి చెందిన కోరుకంటి రాం గోపాల్ రావు స్మారకార్థం బుధవారం కుమారులు అంజన్ రావు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దుర్షెడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించారు.ఈ సందర్భంగా అంజన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అన్నదానం చేయడం ఎం తో తృప్తి గా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు రత్నాకర్,గ్రామ పెద్దలు కోరుకంటి వేణుమాధవరావు, సుంకిశాల సం పత్ రావు,కోరుకంటి వెంకటేశ్వరరావు,నర్సింగరావు, ఆత్మ చరన్ రా వు, సన్నత్ కుమార్, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిపిటిఎల్ఎ ప్రెసిడెంట్ గా నామినేషన్ అందించిన రహమాన్

### ప్రవేట్ టీచర్స్,లెక్చరర్స్ సమస్యల కోసం పోరాడుతా


**జమ్మికుంట,జనవరి22, ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ ప్రైవేట్ టీచర్స్, లెక్చరర్స్ అసోసియేషన్ (టీ పి టీ ఎల్ ఏ ) జమ్మికుంట మండల అధ్యక్షులుగా స్రవంతి జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా పనిచేస్తున్న మహమ్మద్ అబ్దుల్ రహమాన్ ఖాన్ బుధవారం ఎన్నికల కమిటీ ప్రధాన అధికారిగా వ్యవహరిస్తున్న డాక్టర్ పుల్లూరి సంపత్ రావు కి తమ అనుచరులతో నామినేషన్ పత్రాలను సమర్పించారు. జమ్మికుంట మండల ప్రెసిడెంట్ గా పోటీకి నిలుస్తున్న రహమాన్ ఖాన్ మాట్లాడుతూ ప్రైవేటు ఉపాధ్యాయుల, లెక్చరర్స్ యొక్క సమస్యల పరిష్కారానికి పోరాడుతానని, అందరికీ హెల్త్ కార్డులు, పిఎఫ్ లు కట్టించడం కోసం యాజమాన్యాలతో పోరాటం చేస్తానని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేటు పాఠశాలలు కళాశాలలో పనిచేస్తున్న వారికి సెలవు దినాలు వర్తించేలా కృషి చేస్తానని విద్యావంతులైన ఉపాధ్యాయులు మా విన్నపాన్ని మన్నించి ఈనెల 26న జరిగే ఎన్నికల్లో నాకు ఓటు వేసి గెలిపించగలరని ఓటర్లను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు చుక్క భాస్కర్, మ్యాకాల శ్రీనివాస్ యాదవ్, నల్ల శ్రీనివాస్ రెడ్డి,కొండ విజయ్, ప్రముఖ విద్యావేత్త మహమ్మద్ అంకూస్, అధ్యాపకులు అంజిబాబు, కిషన్,రాజేందర్, తబస్సుమ్, స్వప్న, మమత, అలేఖ్య, పక్రోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



# ఐకెపి అద్దే ట్రాక్టర్.. కోర్టుకి ..

- ఏడాది కాలంగా కళ్ళు మూసుకున్న ఏపిఎం
- ఉన్నట్టుండి పుట్టుక వచ్చిన పునరుద్ధరణ సర్టిఫికెట్
- బకాయిల చెల్లింపులో అవకతవకలు
- రెండేళ్లుగా ఒకరికే అద్దే ట్రాక్టర్




ఒప్పంద పత్రము

**మల్లాపూర్ జనవరి 22,ప్రజాజ్యోతి :** వ్యవసాయ రంగానికి అద్దెకి ఇవ్వాల్సిన ఐకెపి ట్రాక్టర్ అక్రమ ఇసుకను తరలిస్తూ పోలీసులకు పట్టుబడిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మండల కేంద్రంలోని కనకసోమేశ్వర మండల మహిళా సమైక్య నుండి ముత్యంపేట గ్రామానికి చెందిన వెంకటేశ్వరా సంఘ సభ్యురాలు అద్దెకు తీసుకోగా ఆ ట్రాక్టర్ ఇటీవల ఇసుకును అక్రమంగా తరలిస్తూ పోలీసులకు పట్టుబడింది. కాగా పట్టుబడిన ఐకెపి ట్రాక్టర్ ని పోలీసులు కోర్టుకి రాసినట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్న ఏపిఎం కి ఏం పట్టనట్లు వ్యవహరించడం పై సార్వత్ర విమర్శలు వెలువేతున్నాయి. కాగా రెండేళ్లుగా ఒకే వ్యక్తికి ట్రాక్టర్ ను అద్దెకు ఇవ్వడం బకాయల చెల్లింపు పై చూసి చూడనట్లు వ్యవహరించడం ఐకెపి ఎపిఎం వ్యవహార శైలికి అనుమానాలకు తావిచ్చింది. ఇదిలా ఉంటే 21-04-2023లో మహిళా సమైక్య సంఘం నుండి అద్దెకు తీసుకోగా ఏడాది గడిసిన తర్వాత ఆసక్తి కలవారికి ట్రాక్టర్ ని అందించకపోగా పునరుద్ధరణ సర్టిఫికెట్ లో గతంలో కేటాయించిన వారికే కల్పిస్తూ 21-04-2024నా శుక్రవారం నాడు ధ్రువీకరించిన్నట్లు తెలిపారు. కానీ సంవత్సరం వెనక్కి తిరిగి చూస్తే 21-04-2024 రోజు ఆదివారం కావడం అద్దెకు తీసుకున్న వ్యక్తికి ఏపిఎం వత్తాసు పలికినట్లు అయింది. ఏపీఎం తన విధులను మరిచి అక్రమ ఇసుక రవాణాలో పోలీసులకు పట్టుబడిన ట్రాక్టర్ సదరు వ్యక్తికి మళ్లీ అద్దేకు ఇచ్చే దిశగా పగ్గాలు అప్పజెప్పినట్లుగా పునరుద్ధరణ సర్టిఫికెట్ తయారు చేసినట్లుగా తెలుస్తుంది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు ఏపీఎంపై చర్యలు తీసుకోరనే ధీమా ఎపిఎం వ్యక్త పరుస్తున్నట్లు సహ ఉద్యోగులు బహిరంగంగా చర్చిస్తున్నారు.

## ప్రజా పాలనలో పారదర్శకంగా పథకాల అమలు

### గ్రామ సభ లో లబ్ధిదారుల ఎంపిక

**ఇల్లందకుంట,జనవరి22, ( ప్రజాజ్యోతి ):** రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలు ప్రజలకు చేరువ చేయడానికి గ్రామ గ్రామాన ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలు నిర్వహించి పథకాలను పారదర్శకంగా అర్హులైన లబ్ధిదారులకు ఎంపిక చేస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇల్లందకుంట మండల మైనారిటీసెల్ అధ్యక్షుడు మహమ్మద్ అజ్గర్ పాషా అన్నారు.. ఇల్లందకుంట మండలంలోని సిరిసిరి గ్రామంలో ప్రత్యేక గ్రామసభలో గ్రామానికి వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేస్తూ ఎవరైనా ప్రస్తుతం వచ్చిన ఎంపిక లిస్టులో తమ పేర్లు లేనట్లయితే స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో కూడా తమ పేర్లను నమోదు చేసుకుని వివిధ పథకాలను పొందాలని మండల ప్రజలకు సూచించారు.. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అర్హులైన పేదవారికి ఇచ్చిన హామీలను నెరవేర్చుకోవడంతో పేదల కళ్ళల్లో ఆనందం చూస్తున్నామని భవిష్యత్తులో ఇచ్చిన హామీలన్నీ ప్రతి లబ్ధిదారునికి చేకూరే విధంగా కాంగ్రెస్ మండల పార్టీ పనిచేస్తుందని పథకాలు అందని వారు నిరాశ చెందవలసిన పనిలేదని ప్రతి పథకం నిరంతర ప్రక్రియ అని అర్హులు దరఖాస్తు చేసుకుంటే పథకాలు ఇంటికి వస్తాయని భరోసా ఇచ్చారు.. గ్రామ సభలో పాల్గొన్న లబ్ధిదారులు వివిధ పథకాలకు వినతి పత్రాలు అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ రాజేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ నేరెళ్ల కుమార స్వామి, మాజీ సర్పంచ్ బుర్ర రమేష్, కురిమిండ్ల చిరంజీవి, ఎలబద్రి సమ్మయ్య, బోగం సాయిరామ్, బోగం చిరంజీవి, మురహరి రాజు,కొండ రమేష్,జమిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అనాధ పిల్లలకు ఆర్థిక సాయం

**కొడిమ్యాల,జనవరి 22,(ప్రజాజ్యోతి):** మండలంలోని తిప్పాయిపల్లి గ్రామంలో ఇటీవల తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన ఇద్దరు చిన్నారులు దివ్య,మనిదీప్ లకు బుధవారం స్థానిక ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ సత్యం 30వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసి ఔదార్యాన్ని చాటుకున్నాడు.అనాధలుగా మారిన పిల్లలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న సత్యం తమ వంతు సాయం చేయడం పట్ల ప్రధానోపాధ్యాయుడిని పలువురు అభినందించారు.ఈ కార్యక్రమంలో నాయకులు మ్యాకల మల్లేశం,గ్రామస్తులు పాల్గొన్నారు.



## ప్రజా పాలన కార్యక్రమం

**రాయికల్ మండలం ప్రజా జ్యోతి , జనవరి 22** తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన వార్డు సభలలో భాగంగా ఈ రోజు రాయికల్ పట్టణములోని 3 వార్డులు (వార్డు 4,5,6) లలో వార్డు సభలు నిర్వహించనైనది. ఇట్టి వార్డు సభలకు ప్రజలు అధికశాతంలో పాల్గొన్నారు మరియు ఈ రోజు జరిగిన వార్డు సభలలో రేషన్ కార్డులకు 88 మరియు ఇందిరమ్మ ఇండ్లకు 80 దరఖాస్తులు వచ్చిన్నవి. ఇట్టి వార్డు సభలకు ముఖ్య అతిదులుగా శ్రీయుత గౌరవ చైర్ పర్సన్ మోర హన్మండ్లు , స్పెషల్ ఆఫీసర్ DEO రాము, వైస్ చైర్ పర్సన్ శ్రీమతి గండ్ర రమాదేవి శ్రీయుత తహసీల్దార్ శ్రీయుత కమిషనర్ శ్రీ ఎ. జగదీశ్వర్ గౌడ్ , వార్డు కౌన్సిలర్స్ శ్రీ టి.శ్రీధర్, శ్రీ వి. మహేష్ గౌడ్ , శ్రీమతి అన్వారి బేగం, క్లస్టర్ ఆఫీసర్ శ్రీ బి. వెంకటి , రెవెన్యూ ఆర్. ఐ, వార్డు అధికారులు, ఆర్. పి లు, ప్రజలు, నాయకులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజారాం శివారులో రోడ్డు ప్రమాదం

**జగిత్యాల రూరల్, జనవరి22,(ప్రజా జ్యోతి)** జగిత్యాల కరీంనగర్ ప్రధాన రహదారిపై రాజారం శివారులో బుధవారం రోడ్డుప్రమాదం జరిగింది. కారు, అంబులెన్స్ను లారీ ఢీకొంది. స్థానికుల కథనం ప్రకారం కరీంనగర్ నుంచి జగిత్యాల వెళ్తున్న కారును వెనుక నుంచి బియ్యం లోడుతో వస్తున్న లారీ ఢీకొట్టి అదుపుతప్పి ఎదురుగా వస్తున్న అంబులెన్సును ఢీకొన్నది. దీంతో కిలోమీటరు మేర ట్రాఫిక్ నిలిచిపోయింది. అంబులెన్సులో ఉన్న పెషెంట్ను వేరే అంబులెన్సులో తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

**అర్హులను గుర్తించి ప్రతి పథకాన్ని అందజేయాలి**

**ఈనెల 26న నాలుగు పథకాలు లాంచనంగా ప్రారంభం**

**జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**




*జగిత్యాల బ్యూరో జనవరి 22 ప్రజా జ్యోతి:*

లబ్ధిదారులు ఎంపిక నిరంతర ప్రక్రియని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గ్రామ సభలో జగిత్యాల జిల్లా కలెక్టర్ బి,సత్య ప్రసాద్ పాల్గొన్నారు బుధవారం రోజున జగిత్యాల రూరల్ మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో జరుగుతున్న గ్రామ సభలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు వంటి పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అలాగే అర్హులైన పేదవారికి ఏర్పాటు చేసిన గ్రామసభల ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గ్రామ సభలలో 4 పథకాలకు ద్వారా ఎంపిక చేయబడిన అర్హుల జాబితా గ్రామ సభలు అర్హుల పేర్లను ప్రవేశపెట్టారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నాలుగు పథకాల ద్వారా అధికారులందరూ క్షేత్రస్థాయిలో సర్వే చేసి అర్హులను జాబితా ఈరోజు గ్రామసభలో ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. గ్రామసభ ఆమోదంతో అర్హత పొందిన వారికి ఈ పథకాలు వర్తింపజేయడం జరుగుతుందని తెలిపారు.ఇంకా లిస్టులో ఈ గ్రామంలో పేర్లు రాని వారు ఆందోళన చెందవలసిన అవసరం లేదని .కొత్త రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఆత్మీయ భరోసాలు పథకాలు గ్రామసభలు ద్వారా ఏర్పాటు చేసిన కౌంటర్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు అని తెలియజేశారు. జనవరి 26 తారీకు నుండి ఈ పథకాలు ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతర ప్రక్రియ అని కలెక్టర్ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతినిరుపేదలకు ప్రతి పథకాన్ని అందజేస్తుందని అధికారులందరూ క్షేత్రస్థాయిలో అర్హులను గుర్తించి ప్రతి పథకానికి వర్తింపజేయాలని ఆదేశించా రు. ఈ కార్యక్రమంలో. ఎంపీడీవో ,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమి కబ్జాపై మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి లేఖ

*జగిత్యాల జనవరి 22 ప్రజా జ్యోతి:*

జగిత్యాల మండలం రూరల్ గ్రామం నర్సింగాపూర్ లో గల సర్వే నెంబర్లు 437 251 లలో బూమి 100 ఎకరాల పైన అక్రమంగా పట్టాదారు పాసుపుస్తకాలు పొందిన వారి పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేసేందుకు తగు చర్యల చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి.జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలోని జైన గ్రామంలో ప్రజా పాలనలో భాగంగా కార్యక్రమానికి విచ్చేసిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఇట్టి భూమి విషయమై లేక అందజేశారు . జగిత్యాల జిల్లా నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూములు కేవలం స్థానిక నిరుపేద వర్గాల ప్రజలకు మాత్రమే కేటాయించవలసిన విలువైన ప్రభుత్వ భూములను అక్రమంగా అప్పటి రెవెన్యూ అధికారుల అండ దండలతో ధరణి రెవిన్యూ రికార్డ్స్ లలో పేర్లు నమోదు చేసుకొని కబ్జా చేసుకునే ప్రయత్నం చేస్తుండటంతో గ్రామ భవిష్యత్ అవసరాలకు అభివృద్ధి కార్యక్రమాల కోసం కేటాయించేందుకు ప్రభుత్వ భూమి అందుబాటులో లేకుండ పోయే ప్రమాదం ఉందని నర్సింగాపూర్ గ్రామంలోని ప్రభుత్వ భూమిని ఆ గ్రామానికి ఏవిధమైన సంబంధాలు లేని ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు భూమిపై ఎటువంటి హక్కులు లేకున్నా కొంతమంది రెవెన్యూ అధికారులతో కుమ్మక్కై ధరణి ద్వారా రెవెన్యూ రికార్డులలో పేర్లు మార్చుకొని పట్టాదారు పాసుపుస్తకాలు సైతం పొందటంతో పాటు రైతుబంధు సైతం పొందుతున్నారని ఆశ్చర్యం వ్యక్తపరిచారు ప్రభుత్వ భూమిని అక్రమంగా కబ్జా చేసుకునే ప్రయత్నం చేస్తున్న వ్యక్తుల పట్టాదారు పాసు పుస్తకాలను రద్దు పరచాలని గతంలో కలెక్టర్ దృష్టికి తీసుకు వస్తూ అక్రమంగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 437 251లలో పట్టాలు పొందిన వారి వివరాలు అందజేయాలని కోరడంతోపాటు అక్రమంగా పట్టాలు పొందిన వారి పట్టాదారు పాసుపుస్తకాలను రద్దు చేయాలని కోరిన కేవలం సర్వే నంబర్ 437లోని వివరాలు మాత్రమే అందజేసి ప్రభుత్వ భూ ఆక్రమణదారులపై ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజల్లో తప్పుడు సంకేతాలు వెళ్లే ప్రమాదం ఉందని ఇట్టి ప్రభుత్వ భూమి సర్వే నెంబర్లు 437 251లలోని 100 ఎకరాల పైన భూమికి సంబంధించి అక్రమణదారుల పట్టాదారు పాసుపుస్తకాలు రద్దు చేస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది




## సి.ఆర్.ఈ. సర్టిఫికేట్ ను అందుకున్న అట్ల స్వప్న

**ప్రవర్తన మార్పులను గుర్తించాలి – అట్ల స్వప్న పి. హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్**

*జగిత్యాల బ్యూరో జనవరి 22 ప్రజా జ్యోతి:*

మనోవికాస్ నగర్ సికింద్రాబాద్ లోని జాతీయ సంస్థ ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ఆర్.సి.ఐ. ఆధ్వర్యంలో బుధవారం మేధో వికాస వైకల్యాలు కలిగిన వ్యక్తి ప్రవర్తనలో సవరణ అనే అంశంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమం లో ఉత్తీర్ణత సాధించిన పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రిన్సిపాల్ గణేష్ షేర్ గారే చేతుల మీదుగా సర్టిఫికేట్ ను అందుకున్నారు. ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. ప్రత్యేక విద్యా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన నిరంతర పునరావాస విద్యా కార్యక్రమం లో పి.హెచ్.డి. రిసెర్చ్ స్కాలర్ అట్ల స్వప్న పాల్గొన్నారు. స్కాలర్ స్వప్న మాట్లాడుతూ పిల్లల ప్రవర్తన లో మార్పులను ముందుగానే గుర్తించి సరైన



శిక్షణ ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తును అందించగలుగుతామని వికలాంగుల హక్కుల చట్టం 2016 వికలాంగులకు సమాన అవకాశాలు మరియు గౌరవప్రదమైన జీవితాలను గడపవచ్చని తెలుపుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఈ.పి.ఐ.డి. స్పెషల్ ఎడ్యుకేటర్ సింగ్ సైని, డా కూన లలిత, డా బొరా సాయి లక్ష్మి, డా అహ్మద్ అతియా తదితరులు పాల్గొన్నారు.

## ఏకిన్ పూర్ గ్రామంలో ప్రజా పాలన వార్డు సభ కార్యక్రమం

*కోరుట్ల జనవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి*

జగిత్యాల జిల్లా కోరుట్ల మున్సిపల్ పరిధిలోని 06,వ వార్డు ఏకిన్ పూర్ గ్రామ పంచాయితీ ఆవరణలో బుదవారం వార్డు సభ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా వార్డు అధికారులు నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ళు, రైతు భరోసా సంక్షేమ పథకాల కోసం అర్హులైన వారి నుండి అప్లికేషన్ ఫారంలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ, మున్సిపల్ డివై ఈఈ సురేష్, మున్సిపల్ వార్డు ఇంచార్జ్ మహేష్, వార్డు కౌన్సిలర్ బద్ది సుజాత మురళి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాశిరెడ్డి వెంకట్ రెడ్డి, మ్యాదరి లక్ష్మన్, బన్న రాజేష్, జాగీలం భాస్కర్, మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కల్లెం శంకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ నూతుల శంకర్ రెడ్డి, మ్యాదరి రాజేశం, ఇల్లెందుల శ్రీధర్, మ్యాదరి గణేష్, స్థానిక కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే





*కొడిమ్యాల,జనవరి 22,(ప్రజాజ్యోతి ):*

మండలం నాచుపల్లి గ్రామంలో 19.80 లక్షల వ్యయంతో పీఏసిఎస్ గోదాం ప్రహరీ గోడ నిర్మాణ పనులకు బుధవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేశారు.తదనంతరం పూడూర్ ప్యాక్స్ ఆధ్వర్యంలో 38.62 లక్షలతో 500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యంతో నూతనంగా నిర్మించిన గోదాంను ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్లు మేనేని రాజనర్సింగరావు,బండ రవీందర్ రెడ్డి,ఏయంసి వైస్ ఛైర్మెన్ గడ్డం జీవన్ రెడ్డి, ఏయంసి డైరెక్టర్ బర్ల లింగయ్య,గాజుల అజయ్,తాల్లపెల్లి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మ నగర్ లో ప్రజా పాలన గ్రామసభ



*మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 22, ప్రజా జ్యోతి:*

మండలం లోని ఆత్మ నగర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన గ్రామ సభ ప్రజల సహకారంతో శాంతి యుతంగా ముగిసింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ తాహసిల్దార్ రాజ్ మహమ్మద్ హాజరయ్యారు. రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారి పేర్లు ప్రకటించారు. అలాగే నూతన అర్జీలను అధికారులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ భూమేశ్వర్, సెక్రటరీ నిజాముద్దీన్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు చిలువరి విజయ్, పాలెపు నీలమ్మ, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కమిటీ అధ్యక్షుని సన్మానించిన జువ్వాడి నర్సింగరావు



*మెట్ పల్లి ప్రతినిధి, జనవరి 22, ప్రజా జ్యోతి:*

ఇటీవల మెట్పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులుగా భారీ మెజారిటీ తో ఎన్నుకోబడిన రజియోద్దీన్, అక్తర్ జానీ నీ కోరుట్ల నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జువ్వాడి నర్సింగ్ రావు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి ముస్లిం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు రజియుద్దీన్ అక్తర్ జానీ వర్కింగ్ ప్రెసిడెంట్ మోఖిం అడ్వకేట్ అబ్దుల్ హఫీజ్ మహమ్మద్ రజాక్ మహమ్మద్ అజీమ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహమ్మద్ రైసుద్దీన్, మొహమ్మద్ మోఖిం,కలిం జానీ షకిల్ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల ఎల్వోసీ అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



**జగిత్యాల రూరల్ , జనవరి 22,(ప్రజా జ్యోతి )**

జగిత్యాల రూరల్ మండలం సంఘం పల్లి గ్రామానికి చెందిన ముక్కెర రాజ్ కుమార్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ చికిత్స చేసుకొనే ఆర్థిక పరిస్తితి లేక ఇబ్బంది పడుతూ ఉండగా స్థానిక నాయకులు సమస్యను ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా సీఎం సహాయనిది ద్వారా 2 లక్షల 50 వేల రూపాయలు విలువగల ఎల్ఓసి నీ రాజ్ కుమార్ కుటుంబ సభ్యులకు జగిత్యాల లో అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ వీరి వెంట మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు బాల ముకుందం,మాజీసర్పంచులు మల్లయ్యా,అంజన్న,గొడిసెల గంగాధర్,రాజేశ్వర్ రెడ్డి,మాజీ పాక్స్ చైర్మన్ నారాయణ రెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల, జనవరి 22 ప్రజా జ్యోతి:**



జగిత్యాల పట్టణ 10,25,26,27, 39 వార్డులలో టి యూ ఆఫ్ ఐ డి సి నిధు లు 80 లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ జగిత్యాల బీట్ బజార్ వేజ్ నాన్ వెజ్ మార్కెట్ లో 35 లక్షలతో మరుగుదొడ్లు,మిగులు పనులు పూర్తి కి శం కుస్థాపన చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,కమిషనర్ చిరంజీవి,కౌన్సిలర్ లు భారతి రాజయ్య,ఆరుముళ్ళ నరసమ్మ (పవన్), రజీయుద్ధిన్, అస్మా అంజుమ్ షకీల్,అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,తాజుద్దీన్, ఏ ఈ శరన్ ,కౌన్సిలర్ లు,నాయకులు,వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న దావా వసంత సురేష్



**జగిత్యాల , జనవరి 22, ప్రజాజ్యోతి**

జగిత్యాల రూరల్ మండలం కన్నాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమన్వయ కమిటీలో సమావేశంలో పాల్గొన్న జిల్లా తొలి జడ్పీ మాజీ చైర్పర్సన్ దావ వసంత సురేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూకేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని మళ్లీ తిరిగి కెసిఆర్ ని సీఎం అయ్యేవరకు అందరూ కలిసి పనిచేయాలని అన్నారు. మీకు ఏ సమస్యలు ఉన్న నేను అండగా ఉంటా అని అన్నారు.ఈ కార్యక్రమంలో రూరల్ మండలం అధ్యక్షుడుఆనంద్ రావు , మండల సీనియర్ నాయకులు కమలాకర్ రావు,గంగారెడ్డి యూత్ నాయకులు వేణు,శరత్,సృజన్. మురళీ ప్రభు ప్రశాంత్ మహిళలు సింధు ప్రియ,గౌతమి, లక్ష్మి బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## స్వామి వివేకానంద విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల అర్బన్ జనవరి 22 ప్రజాజ్యోతి**



స్వామి వివేకానంద ఆశయాలు ఆలోచనలు మనము ముందుకు సాగాలి. వివేకానంద ని స్ఫూర్తి మరువలేనిది. అన్నారు ఈ కార్యక్రమంలో ము న్సిపల్ చైర్మన్ ఆడువాల జ్యోతి లక్ష్మన్,కమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,Dyso రవిబాబు,DE నాగేశ్వర్,కౌన్సిలర్ లు జుంబర్తి రాజ్ కుమార్,గుర్రం రాము, దాసరి లావణ్య, పద్మావతి పవన్,బొద్ద జగదీష్,నాయకు చెట్పల్లి సుధాకర్ ,కొమురవెల్లి లక్ష్మి నారాయణ,స్వామి వివేకానంద సమితి సెక్రటరీ మ్యన మహేష్,టివి సూర్యం, నరేందర్ రావు,రామకృష్ణ, acs రాజు,సుధాకర్ రావు, గంగారాం, కత్రోజ్ గిరి, శరత్ రావు,రంగు మహేష్,రామకృష్ణ రెడ్డి,పోతునుక మహేష్,ఏనుగంటి రవి,క్రాంతి, చిట్ల మనోహర్, జంగిలీ శశి, సంకే మహే ష్,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస శిక్షణ



**మల్లాపూర్ జనవరి 22,ప్రజాజ్యోతి:**

మండలం లోని సాతారం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సమాజంలో జరుగుతున్న దుష్పరిణామాలు వాటిని ఎలా ఎదుర్కొనలో వివరిస్తూ అవగాహనా సధుస్సును నిర్వహించాగ ప్రముఖ సైకాలజిస్టు & వ్యక్తిత్వ వికాస నిపుణుడు అడ్డిగ శ్రీనివాస్ పాల్గొని మాట్లాడారు....ప్రతి విద్యార్థి తన జీవితం లో ఉన్నతమైన లక్ష్యాలను



సాధించాలాంటే ముందుగా తెలియని విషయాలను గురించి అడగాలి,వారు చెప్పే విషయాలను వినాలి, తద్వారా అట్టి విషయాలను అనుసరించాలి, అని పై మూడు విషయాల మీద శ్రద్ధ కనబరిస్తే ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని ప్రముఖ సైకాలజిస్టు & వ్యక్తిత్వ వికాస నిపుణుడు అడ్డిగ శ్రీనివాస్ తెలిపరు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నేదునూరి శ్రీహరి,పాఠశాల ఉపాధ్యాయుడు సదాశివ్, శేషగిరి,శ్రీనివాస్,చంద్ర ప్రకాష్, మల్లేశం,అర్చన, ఖాజా మొహియుద్దీన్,చంద్రకళ, గీత పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**– జగిత్యాల డిఆర్డీవో రఘువరన్**

**కోరుట్ల జనవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి**

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని జగిత్యాల డిఆర్డీవో రఘువరన్ అన్నారు. కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్ గ్రామంలో బుధవారం జరిగిన గ్రామసభలో జగిత్యాల డిఆర్డీవో రఘువరన్, కోరుట్ల ఎంపిడివో రామ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని అన్నారు. ఎవరైనా అర్హుల పేర్లు లబ్దిదారులు లిస్ట్ లో లేకపోతే తిరిగీ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో



గ్రామ పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్, బిసి సెల్ జిల్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సంగని శంకర్, నాయకులు ఉషకోల పరమేశ్వర్, సూరినేని అరుణ్ రావు, భైకం గంగ మల్లయ్య, మంద రంజిత్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల మంజూరు కోసం ఇరువురు మంత్రులను కలిసిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల జనవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి**

కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కోరుట్ల నియోజకవర్గం ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రతిపాదించిన అభివృద్ధి పనులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు ఇరువురు తెలంగాణ రాష్ట్ర మంత్రులను కలిసి విన్నవించారు జిల్లా ఇన్చార్జ్ మంత్రి రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్కుమార్ రెడ్డిని కలిసి కోరుట్ల నియోజకవర్గం మెట్పల్లి మండలంలోని ఆత్మకూరు సాగునీటి సమస్యను దృష్టిలో ఉంచుకొని శ్రీరామ్ సాగర్ వరద కాలువ నుండి ఆత్మకూరు గ్రామ పరిధిలోని మూడు చెరువులకు నిరంధించే లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని వెంటనే మంజూరు చేయాలనిమంత్రి ని కోరారు అదేవిధంగా



రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి కోరుట్ల నియోజకవర్గం లోని రెండు బస్సు డిపోలకు అదనపు బస్సులను కేటాయించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు అలాగే నియోజకవర్గంలోని మండల కేంద్రాల నుండి గ్రామాలను కలుపుతూ హైదరాబాద్ వరకు ఆర్టీసీ బస్సులు నడిపించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలి

**యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్**

**కోరుట్ల జనవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి**

జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాని యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కటుకం చంద్రశేఖర్ కోరారు. ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో బుధవారం ఆయన మాట్లాడుతూ ఏఐసీసీ అధినేత మల్లిఖర్జున ఖర్గే, లోకసభ ప్రతిపక్ష నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీలు కాంగ్రెస్ పార్టీలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యం కల్పించాలనే లక్ష్యంతో ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టినట్లు తెలిపారు. సామాజిక, ఆర్థిక, విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిన బీసీ సామాజిక వర్గాలకు రాజకీయ రంగంలో ప్రభుత్వం పెద్దపీట వేసి, పార్టీ పదవులలో వారికి సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాష్ట్రంలో గాని, నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో గాని అత్యధిక జనాభా కలిగి, పార్టీ కోసం పాటుపడ్డ బీసీలకు టికెట్లు కేటాయించకుండా నిర్లక్ష్యం చేశారని అన్నారు. ప్రస్తుతం జిల్లా అధ్యక్షుడిని మారుస్తున్నారన్న ఊహాగానాల నేపథ్యంలో అట్టి పదవిని స్వర్గీయ మాజీ ఎమ్మెల్యేలు కొమిరెడ్డి రాములు, జ్యోతి దేవి దంపతుల తనయులు, సుప్రీంకోర్టు న్యాయవాది కొమిరెడ్డి కరంచంద్ లేదా కొమిరెడ్డి విజయ్ ఆజాద్ కు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

